# పూనకం....!

"సంపత్ కుమార్"

షాపుతలుపులు మూసుకొని అప్పుడే శీతారాంసెట్టి యింటికివచ్చి, మూలని చెప్పులు విడుస్తున్నా... ఏదో మూలుగు వినబడి, యినప్పెట్టికి పనివచ్చిందను కొంటూ గదిలో ప్రవేశించాడు... పెళ్ళాన్నిచూసి, ముఖంచిట్లించుకుని, 'వచ్చిందీ రోగం—? నా సంపాదనంతా నీరోగానికే పోతూంది--రెండుదినాలు చిడుము, తర్వాత కడుపునొప్పి, ఆవెంటనే ముడ్డి నొప్పి—దగ్గున్నూ—ఆపాడు పచ్చిపెసరపప్పు అస్త మానూ నెమరవేయకపోతేనేం గొడ్డులా?...' తిట్టుకుంటూ పదహారు బొత్తాములు విప్పి కోటును చిలకొయ్యకు వేలాడదీశాడు.

మూలుగు కొంచెం పెద్దగా వినిపించి, తిరిగి చూశాడు. ఒణుకుతూంది! భయమేసింది. ఒళ్ళు పట్టిచూద్దామని అనుకున్నాడు. కాని—ఎవరైనా చూస్తే?—సిగ్గయింది! లేక — చెంపమీదొకటి తంతుందేమోనని భయం!...

'సరే—మరో యేభైరూపాయలు ఆ రామారావు డాక్టరు మొఖాన్నికొట్టాలి'అని సణుక్కొంటూ బైట కాలుపెట్టబోయాడు. ఆమె యేడుపు మొదలెట్టింది. తిరిగి చూశాడు, భార్య కళ్ళెర్రజేసి చూసింది. వొణుకుతూ! అపార్థం చేసుకున్నందుకు నొచ్చుకుని, వెనక్కితిరిగాడు.

'ఎవరు నీవు? ఎందుకు యేడుస్తున్నావు? ఏంకావాలి?' ప్రశ్నలమీద ప్రశ్నలు గురిపించాడు గర్జిస్తూ.

దేవి వులకనూలేదు, పలకనూలేదు—ఏడుస్తూంది.

'ఏమీ—చెప్పవేమి? అట్లా యేడిస్తే మాకేం తెలుస్తుంది? చెప్పు—నీవెవరవు?' కొంచెం ఘట్టిగా అన్నాడు. లాభంలేకపోయింది. ఆయేడుపు పొరుగిళ్ళనూ ముట్టడించింది......అందరూ వస్తున్నారు! సెట్టికి కొంచెం ధైర్యంవచ్చింది.

'ఏం దెయ్యానివా నీవు?...చీపురుదెబ్బలు కావాలా?' అని కేకవేస్తూ చీపురుకొరకు వెతికి నట్లు నటించాడు. చట్టునతిరిగి కళ్ళెర్రజేస్తూ తీవ్రంగా చూసింది...ఇంతలో పొరిగింటి అమ్మలక్కలు ప్రవేశించారు. వాళ్ళని చూడగానే త్రాచులాలేసి, 'పొండి—అవతలికి పోతారా? పోరా?' అంటూ చిందులుతొక్కింది తలవిరబోసుకొని! హడలి అంతా పరుగుత్తారు స్వాతంత్ర్యానికై దెబ్బలాడేవాళ్లలా! ఇద్దరుముగ్గురు ముసలమ్మలు మాత్రం నిలబడ్డారు ధైర్యంతో!!...

ఒక అవ్వ లోనప్రవేశిస్తూ 'తప్పు శీతారాం! ఆమెమీదెవరో పూనారు' అంటూ మెల్లిగా దగ్గరకువెళ్ళి, 'నీవెవరవో చెప్పు? ఊరికే యేడుస్తే మాకెలా తెలుస్తుంది?' అంది బుల్లగిస్తూ.

'నీ మూడోభార్య కాబోలునబ్బాయీ— ఆచర్యల్లు అట్లానేవున్నాయి—మొన్న సంక్రాంతికి ఏమీపెట్టలేదా?' అంది మరోముసలామె.

'అదేంటవ్వా!...పండక్కి ముగ్గురికీ ఒక్కోటి ముప్పైనలభై రూపాయల చీరలుపెట్టాను. క్షీరాన్నం, చిత్రాన్నం, గారెలూ పెట్టాను యెంత లేపనింగు—అయినా!'


కథాంజలి

అన్ని హిగ్గిన్ బాథమ్సు బుక్ స్టాల్సు లోను దొరకును. వెల 0-2-0

ఆమె యేడుపు రాగమాలిక అంతంలేకుండా సాగిపోతోంది, సుబ్బులక్ష్మి గానంలా! నిజంగా యీ రాగమాలిక రికార్డుచేస్తే అరవసినీమాహాలుల్లో రూపాయల వర్షం కురుస్తుంది! విచారంగా అంతా ఆమెవైపు చూశారు, కాని మాట్లాడలేదు. 'వీరవరో చెప్పు తల్లీ? మాలో లోటేమైనావుంటే చెప్పు, సర్దుకుంటాము' అంది ముసలమ్మ.

'పార్వతమ్మని' అంది. రాగమాలికను పూర్తి చేసి చప్పున చరణం అందుకుని.

'నేచెప్పలేదయ్యా!' అంది కన్నులెగరేసి ముసలవ్వ.

'ఏంకావాలి పార్వతమ్మా?—'

'అడగండి తనకేమి తక్కువచేశానో?—' అని అందుకున్నాడు శీతారాం.

'మా—ఏంచేశావు! నీతో వున్నన్నాళ్ళూ నా బంగారు అని—' ఆగింది. మళ్ళా వూగుతూ ఝూంకారించి, 'పెద్దపెళ్ళానికి మంచివిపెట్టి, నాకో—పారేసే చీరపెట్టావు' అని యేడుపు మొదలెట్టింది.


'ఏమి—నీకే మంచిది పెట్టాను' అంటూ లేచాడు కోర్టులో వాదించే ఎడ్వకేటులా!


తంతిని ఒక్కసారి మీటింది.

'నీవుండవయ్యా!— ఏదో— పార్వతమ్మా! కలిగింది పెట్టాడు...తప్పు మహామంత్రన్నా చేస్తాడు' అని బుజ్జగించి, 'ఊరుకో—పెడతాడులే' అంది ఆ వాదంతో కలిపి!

'ఎలాంటిది కావాలో మరి...అడుగవ్వా?—' చెప్పు పార్వతీ!—'


## క్రొత్తరకాలు! క్రొత్తపోకడ!









స్వచ్ఛమైన బంగారు - కావలసినప్పుడు
సొమ్ము చేసుకొనవచ్చును.

ఈ నగలు బంగారు గిల్టువేసినవికావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడియుంది. కొద్దిఖరీదుకే ఎక్కువ నగలొస్తాయి.

మా కాతాదారులందరు మా టి. సి. యన్. గోల్డన్ మెటల్ నగలు కొన్నిసంవత్సరాలయిన తరువాత కాంతి తగ్గుచున్నవి. అట్లులేకుండా చేయవలసినదని వ్రాసిన లేఖలకు మేము యీ జీవితకాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము ఒకటికి రు. 10-0-0, వి. పి చార్జీ 0-10-0.

పెద్దసైజు గాజులు 2 అం. పైబడినవి జత 1-కి రూ. 20-0-0
మధ్యమసైజు గాజులు $1\frac{3}{4}$ అం. నుండి 2 అం. లోపల జత 1-కి రూ. 15-0-0
బేబీ సైజు గాజులు $1\frac{3}{4}$ అం. లోపల జత 1-కి రూ. 10-0-0
వి. పి. చార్జీలు 0-10-0.




టి. సి. నాగలింగప్ప అండ్ కో.,

280, వాల్‌టాక్సురోడ్, పి. టి., మద్రాసు.

ఏజంటు:—శ్రీ కె. యన్. తిమ్మప్ప శెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

ఉచ్ఛ్వాసనిశ్వాసలు ఒక్కసారి ఝూంకారిస్తూ వదలించి, ముక్కింది.

'శాంతారాం...శకుంతల చీర' అంది. ఒక పచ్చనోటు బూడిదఅయిందని మూలుగుతున్నాడు.

'సాదాదా, సిల్కుదా ?' అంది శీతారాం చెల్లి ! సెట్టి వళ్ళుకొరుక్కున్నాడు.

'అదంతా యెందుకే ?-' అనేశాడు పట్టలేక.

'అందుకే చెప్పలేదు— నేనంటేనే అంత !' అంది...కాంభోజీరాగం బిగిన్ !

'అబ్బాయీ ! పెట్టేది యెట్లాతప్పదు. ఆమె కోరికే దీర్చరాదూ ?' అంది.

'సరే' అన్నాడు నిస్పృహతో.

'చెప్పమ్మా—నీకెట్లాంటిది కావాలో ?'

అందర్నీ పొమ్మని సైగచేసింది. అంతా వెళ్లిపోయారు.


## మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహము నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి, మిక్కిలి బలమును, వీర్య వృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

## రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాట్లాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం-పెరిదేపి, నెల్లూరుజిల్లా.


'సిల్కుది కావాలి. గూట్లో—తన పిల్లోనితో ... వుంటూన్నప్పుడు శకుంతల కట్టుకున్న చీర!' అంది నిదానంగా.

'సరేలే !' అన్నాడు—మూడునోట్లకే చిచ్చుపెట్టిందని విచారిస్తూ.

'ఎప్పుడు ?' అంది కాంభోజీరాగంలో.

'నీవే చెప్పు !' అన్నా గానంలో అరవ దుష్యంతుడులా !

'రేపు' అంది అరవ శకుంతల.

'సరే !' అన్నాడు. కాంభోజీరాగం ముగిసింది—వాన వెలిసినట్లయింది...

* * *

మర్నాడు యెక్కడా దొరక్క బ్లాక్ మార్కెటులో మూడువందలుపెట్టి 'శాంతారాం శకుంతల' చీర కొనితెచ్చి సాంబ్రాణీ ధూపాలతో, క్షీరాన్న నైవేద్యంతో ఒప్పగించాడు పార్వతమ్మకని అనసూయమ్మకు !...

గదిలో కూర్చొని అయిన ఖర్చులజాబితా చూసుకుంటున్నాడు. శకుంతల చీరెతో అనసూయమ్మ ప్రవేశించింది నవ్వుతూ !...సెట్టి చెవిలో మాతిపెట్టి, ఏదో చెప్పి...'అంటే-కొనిపెట్టారూ?-' అంది. అతనిగుండె గిజగిజా కొట్టుకుంది, నిష్కారణంగా మూడునోట్లు గంగలో కలిసిపోయాయని. 'ఓసి—బోగంలంజీ !...' అంటూ పళ్ళు పటపటా కొరుక్కున్నాడు.

'ఏం—నామీద లేదుగాని—చచ్చినవాళ్ళ మీద పెద్దప్రేమ! వాళ్లొచ్చి కట్టుకుంటారు కాబోలు ?—' అంది తీవ్రంగా చూస్తూ.

అతని హృదయసముద్రంలో బాంబు పడినట్లయింది—కోపంతో లేవపోయాడు. నవ్వుతూన్న అనసూయమ్మను చూసేసరికి చంచల వీక్షణాలలో వున్మత్తుడై యుద్ధపౌరుషాన్ని మరచే తెల్లసోల్జరులా మారిపోయాడు సెట్టి!...అతనిదేహమంతా వేడెక్కిపోయింది. అతనికీ పూనకం వచ్చింది. ఉద్రేకంతో శకుంతలచీరెలో యిద్దరూ ఐక్యమైపోయారు.

పూనకం యిద్దరికీ లాభాలనే యిచ్చింది!...